సౌత్ ఇండియన్ రైల్వే

కుంభకోణములో మహా మఘం ఉత్సవము

కుంభకోణములో 1945 ఫిబ్రవరిలో జరుగనున్న మహా మఘం ఉత్సవమునకు ప్రత్యేకపు ఏర్పాట్లేవియు చేయజాలరనియు, ప్రత్యేకము గా రైళ్లేవియు నుపయోగింపజాలరనియు సౌత్ ఇండియన్ రైల్వే పరిపాలకులు తెల్ప మిక్కిలి చింతించుచున్నారు. రైలుబండ్లలో జనము పెరిగి పోకుండుటకు గాను ప్రతి స్టేషనులోను బుకింగు చాలా తగ్గింపబడును. కాబట్టి ఈ ఉత్సవము కొరకై కుంభకోణము పోవదలచిన ప్రజలను రైలుబండ్లలో ప్రయాణము చేయవద్దని హెచ్చరింపుచున్నారు. యాత్ర పరిస్థితులవలన ఈ రైల్వే వారిట్లు నిర్ణయింపవలసి వచ్చినది. ఇది ఎంతయు చింతింపవలసిన దైనను, తప్పనిసరిదై యున్నది.

Reg. No. 1118. విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 11-2-1945 No, 259

కేంద్రప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

దక్షిణాఫ్రికామీద వాణిజ్యాంక్షలు అమలుజరుపనందుకు

భారతశాసనసభలో ప్రతికూలపక్షముల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నేషనల్ వార్ ఫ్రంటును రద్దుచేయాలనే యామిన్ ఖాన్ గారి తీర్మానంపై చర్చ నుగ్గుతేలు విషయ తీర్మాన ప్రతిపాదన కాలం (సాయంత్రం నాలుగు గంటలు) ఆరన్నా కాగానే లాల్చంద్ నవల్రాయ్ గారు దక్షిణాఫ్రికాపై ఇండియా ప్రభుత్వం వాణిజ్యాంక్షలప్రయోగింప లేకపోయినందుకు ప్రభుత్వ చర్యపట్ల ఆక్షేపణ తెలపటానికి ఒక అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించినారు. తీర్మానం అసెంబ్లీచే అంగీకరింపబడింది.

ప్రభుత్వం తన విధిని నిర్వర్తింపవలసిన ప్రభుత్వాన్ని ఖండించడానికి సభ్యులకు జీంకే అధికారం హక్కులేదంటూ నవల్రాయ్ గారు తమ తీర్మానాన్ని ప్రతిపాదించినారు. లండనులోని ఇండియా ఆఫీసు ఈ విషయమై చర్చించినప్పుడు కామన్వెల్తు రిలేషన్స్ సభ్యులు ఖరేగారు పెద్ద కథుర్లు చాలా చెప్పారనీ ఇంతవరకూ ఏమీ జరగలేదనీ, ఇందు విషయమై దేశంలో అభిప్రాయం చాలా తీవ్రంగా వుందనీ నవల్రాయ్ గారు తెలిపినారు.

గోవింద దేశముఖ్ గారు మాట్లాడుతూ ప్రతీకారం చట్టాన్ని అమలుపరుస్తామని ప్రభుత్వం సభకు క్రిందటి దఫా హామీ ఇచ్చికూడా అపని చేయడానికి భయపడుతూ వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దెబ్బతీనే ధోరణిలో లేదు సరిగదా విజ్ఞాపనలను చేసికొని స్థితిలో పడినదనీ వీటన్నింటినీ యూనియన్ ప్రభుత్వం ఖాతరు చేయనే లేదనీ దేశముఖ్ గారన్నారు. వాణిజ్యాంక్షల ప్రయోగినీ యుద్ధకృషికి భంగంకలుగుతుందనే మాటే వస్తే యుద్ధకృషి అన్ని దేశాలకూ సంబంధించిందనీ, ఆ విషయమై సంకోచం వదలి నడుంగట్టి రణరంగంలో దిగవలసిందనే ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఆఫ్రికాలోని భారత హైకమీషనర్‌ను పిలిపించి వేయాలన్నారు.

పెనుకదక్షిణాఫ్రికాలో హైకమీషనర్ గా వుండి వచ్చిన సర్ రజా అలీ గారు ప్రసంగిస్తూ అక్కడి భారతీయుల స్థితి ఘోరంగా వుందనీ, వాణిజ్యాంక్షల ప్రయోగించక ప్రభుత్వం కాలయాపన చేయరాదనీ, ఆఫ్రికాకు పయనం కానున్న హైకమీషనరును ఆపవలసిందనీ హెచ్చరించారు. దక్షిణాఫ్రికా ఇంచుమించు యావత్తు జనవారన సప్లయికీ ఇండియామీదనే ఆధారపడివుందనీ ఆ ఎగుమతి దక్షిణాఫ్రికా నుంచి వచ్చే వజ్రాలు, మత్తుపదార్థాలూ, బంగారం దిగుమతులను నిషేధించాలని సర్ రజా అలీ గారు సూచించినారు.

చేయగలిగిన పనులు, ప్రజల కోరికట్లు ప్రభుత్వం చేయనందువల్ల ప్రభుత్వంపై ఆక్షేపణ తెలపడం అవసరమే అని కాంగ్రెసుపక్ష ఉపనాయకుడు అబ్దుల్ కయూం గారన్నారు. ఇప్పుడు హైకమీషనర్‌ను నియమించడం ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తిక్కరించినట్లే అన్నారు. తాము స్వతంత్రజాతిగా అభివృద్ధి చెందాలీ అంటే ఈ బూటకంతో సంబంధం లేకుండా చేసుకోవాలన్నారు. "వేవల్ గారీ ప్రభుత్వం జాతీయప్రభుత్వం అన్నారు. అదే నిజమైతే జపటనే వాణిజ్యాంక్షల ప్రయోగించి ఆఫ్రికాలోని భారతి హైకమీషనరును తిరిగి రమ్మని ఆనాలి" అంటూ కయూం గారు ఉపన్యాసాన్ని ముగించారు.

హైకమీషనరును పంపవద్దనే సూచన చాలా బాగుందనీ, కామన్ వెల్తు రిలేషన్స్ సభ్యులు హైకమీషనరును పంపడం లేదని స్పష్టంగా ప్రకటన చేయాలనీ సర్ కవాజీ జహాంగీర్ గారన్నారు. ఎప్పుడో ఒకప్పుడు ఆంక్షల ప్రయోగించక తప్పదనీ అది ఎంత త్వరలో చేస్తే అంత మంచిదనీ ఆ విషయమై అసలు ప్రభుత్వం ఏమన్నా ఆలోచిస్తూవుందా అని అడిగారు.

చర్చకు సమాధానమిస్తూ డాక్టరు ఖరే గారు సమస్యపై చర్చకు తా నెప్పుడూ సుముఖుడ్నే అన్నారు. తాము విజ్ఞాపనలు చేసుకొనే ధోరణిలో లేమనీ దెబ్బతీయగలం అనేమాటం స్పష్టం చేశామనీ అంటూవుంటే "ఎబ్బే అన్నీ వుట్టిదే" అని సభ్యులు అడ్డు తగిలారు. ప్రభుత్వ చరిత్రలో మొట్టమొదటి దఫాగా ప్రతీకారచర్య అంటూ తీసుకోవడం జరిగిందన్నారు. "ఏమిటి మీరు తీసుకున్న చర్య? ఫలితా లేమిటి? ఉపన్యాసాలు చేయడం మించి తమరు చేసిందేమిటి?" అని సభ్యులు అడ్డుప్రశ్నలు వేసినారు.

"దక్షిణాఫ్రికాపై దండయాత్ర జరిపి ఆప్రభుత్వానికి బుద్ధిచెప్పేటట్లు చేయలేరా" అని మాలానా జఫ్రాలీ గారనేసరికి సభ్యులంతా గొల్లుమని నవ్వారు.

గత సమరంలో నేటాల్ ఇండియన్ కాంగ్రెస్‌కు స్మట్సుగారు హామీ ఇచ్చిం తర్వాత పరిస్థితులేమీ విషమించలేదని కామన్వెల్తు రిలేషన్స సభ్యుడు తిరిగి ఉపన్యాసాన్ని ప్రారంభించినాడు. కేప్ టవును ఒడంబడిక బుట్టదాఖలైందనుకోటానికి ఏమీ ఆధారం లేదన్నారు. ఆ ఒడంబడిక అమలు జరిగేలా చూడటానికి అక్కడ భారత హైకమీషనర్ వుండాలన్నారు. (మీరు దేశానికి ప్రాతినిధ్యం వహించలేరు. అంచేత మీరు ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయడంలేదు" అని ఒక సభ్యుడన్నాడు.) భారతదేశంలో ఉన్న దక్షిణాఫ్రికావారు బహు కొద్దిమందిఅనీ, వారిపై ఏలాంటి నిర్బంధాలూ ప్రయోగించటానికే వీలు లేదని ఖరేగారంటే వాళ్లందర్నీ ఏఢిల్లీ జైల్లోనో, లాహోరుకోట జైల్లోనో వేయరాదా అనిసర్దార్ కాంతసింగ్ గారన్నారు. వర్తకవిషయమైన ఆంక్షలను ప్రయోగించడంగురించి ప్రస్తావిస్తూ ఆ పని సప్లయి, వాణిజ్యశాఖదనీ, ఆ శాఖల పరిశీలన ఇంకా పూర్తికాలేదనీ ఖరేగారు చెప్పినారు. అన్నమాటమీద నిలబడకపోవటం అనే మేమీలేదు, అనీ, తన్ను ఎంతో పీడనచేసినా తనవిధి నిర్వహణంలో ఏమీ లాపంలేదనీ ఖరేగారు సమర్థించేసినారు. సభ్యాభిప్రాయంతోనూ ప్రజాభిప్రాయంతోనూ తానూ కొంతవరకు ఏకీభవిస్తూనే ఉన్నానని ఖరేగారు ఉపన్యాసాన్ని ముగించారు.

డాక్టర్ ఖరే ధోరణి

దక్షిణాఫ్రికాకు సంబంధించిన విరామ తీర్మానంపై చర్చ రసవంతంగా జరిగిందనీ ఖరేగారు జేవిఖోనే విషయాలను తెల్పి పెట్టి ఈ స్థితిని మరీ అభ్యాసం చేసుకున్నాడనీ మా న్యూఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు. వర్తక ఆంక్షలు ప్రయోగించడానికి వ్యతిరేకి ఇష్టంలేని ఖరేగారు అడిగాడు. ఏమైనా అయిన లేన వాదంతో సభ్యులొప్పించ లేకపోయారు సరిగదా ఆయన రాజీనామా, జేవిల్ జేలాయి సంప్రదింపులను గురించి మాట్లాడి మరీ అభ్యాసం చేసినాడు.

కలుగజేయబడిన జవ్యపాకర్యాలు ప్రభుత్వమువారికి తృప్తికరంగానే వున్నాయి.

డా॥ పట్టాభిగారికి గ్రంథ నిషేధం

"డాక్టరు పట్టాభిసీతారామయ్యగారికి "ఇండియా అవ్ రికన్సయిల్లు" (సమాధాన పరచబడని భారతదేశం) అనే ఆంగ్ల గ్రంథాన్ని పంపిస్తే జైలు అధికారులు ఆ గ్రంథాన్ని ఆయనకు అందజేయుటకు వీలులేదని నిషేధించారు. దీనివిషయమై బొంబాయి గవర్నమెంటు కు వ్రాశాము. కాని, వారిదగ్గరుండి జవాబురాలేదు ఏ గ్రంథాలు అందజేయవచ్చునో బొంబాయి గవర్నమెంటువారి యుక్తాయుక్త విచక్షణాసారం నిర్ణయించవచ్చును. వారి విచక్షణాధికారం కూడా విశాలభావంతోనే వర్తింప జేస్తున్నారు" అని పై సభ్యుని ప్రశ్నకే హోం మెంబరు చెప్పారు.

పోలీసువారు హింసించారనీ, జైలులో సరిగా చూడలేదనీ జయప్రకాశ్ నారాయణగారు కోర్టులో ఏదైనా ప్రకటన చేశారా అని చెట్టియార్ గారు ప్రశ్నించారు. హెబియస్ కార్పస్ దరఖాస్తులలో జయప్రకాశ్ నారాయణగారు కొన్ని ఆరోపణలు చేశారని హోంమెంబరు బదులు చెప్పారు. ఈ దరఖాస్తులను హైకోర్టుకు పంపగా హైకోర్టులోసి వేసింది. వీటిని గురించి ప్రభుత్వం విచారించవలసిన అగత్య మేమీ లేదనీ హోం మెంబరు అన్నాడు.

ఆరోపణలు నిజమైనవికావనే వాదనపై హైకోర్టు ఆ దరఖాస్తులను తోసివేయడం జరిగిందా అని భూలాభాయి దేశాయి గారు ప్రశ్నించారు. ఆరోపణలను విచారించడం అవసరమేనని హైకోర్టుకు తోచే పక్షములో రాష్ట్రప్రభుత్వం వారిని గురించి శ్రద్ధవహించడం మామూలు పద్ధతిని హోంమెంబర్ తెలియజేశాడు. హైకోర్టు అవిధంగా నిపార్సు చేయలేదట.

ఇల్లాంటి కేసులను విచారించవలసిందని హైకోర్టును రాష్ట్రప్రభుత్వాలను కోరడానికి న్యాయశాస్త్రం అనుమతిస్తుం అని సర్దార్ కాంతసింగారు తిరిగి ప్రశ్నించారు. అది మామూలు ఆచారమే నని హోంమెంబరు సమాధానం ఇచ్చాడు.

స్థిరాస్తి సంక్రమణబిల్లును ఈ సమావేశంలో చర్చకు పెడతామని ఆర్థిక సభ్యుడు అన్నాడు.

ఆచార్య రంగా

ఆచార్య రంగాగారు పంజాబు రాష్ట్రీయ జాతీయ విద్యార్థి మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుల అనారోగ్య వివరాలు

ఢిల్లీ అసెంబ్లీలో హెూంమెంబరు ప్రకటన

జయప్రకాశ్ నారాయణగార్ని గురించి ప్రశ్నలు

ఢిల్లీ, ఫిబ్రవరి 10: ఢిల్లీ అసెంబ్లీలో నేడు సత్యనారాయణ సింహగారడిగిన ప్రశ్నకు సమాధానంగా హోంమెంబరు యిల్లాంది సమాధాన మిచ్చినారు.

జయప్రకాశ్ నారాయణగారున్నూ రామమనోహర లోహియా గారున్నూ ప్రభుత్వ వ్యక్తిపరోక్ష సౌకర్యము కోసం ఆగ్రా జైళ్లకు ట్రాన్సఫరు చేయబడ్డారు. వారిని వారి రాష్ట్రములకు బదిలీ చేయవలసినదనే ఉద్దేశం ప్రస్తుతం ప్రభుత్వానికి లేదు.

ప్రొఫెసరు రంగాగారడిగిన ప్రశ్నకు సమాధానంగా హోంమెంబరు యిలా అన్నాడు:

జయప్రకాశ నారాయణగారిని, మనోహర లోహియా గారిని బక్కజైలులోనే ఉంచడానికి ఆలోచిస్తాను. నాకు ఆక్షేపణ లేదు. కాని ఆగ్రాలో అటువంటి ఏర్పాట్లుచేయడం కష్టం. వారిద్దరున్నూ సాధారణ జైలులోనే ఉంచబడినారు.

మరొక ప్రశ్నకు జవాబుగా హోంమెంబరు యిలా చెప్పాడు.

జైలులో ఉన్నటువంటి కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులలో రాజేంద్రప్రసాదుగారి ఆరోగ్యం సమారుగానే ఉంది. వారికి చిరకాలం నుంచీ ఉంటున్న ఉబ్బసవ్యాధి మాత్రం అల్లాగే ఉంది. గోవిందవల్లభపంతుగారికి వెన్ను నొప్పి ఉంటున్నది. కాని తగ్గుతోంది. ఒరిసీజం, ఉండుటవల్ల వారికి బహుశః అపలేపను చేయవలసి వస్తుంది

పండిత జవహర్‌లాలు నెహ్రూగారు నడుంనొప్పితో బాధ పడ్డారు. కాని యిప్పుడు ఆ బాధలేదు.

వల్లభాయి పటేలుగారికి పేగులలో ఉన్న ఒక మాంసగ్రంథి చాలా సంవత్సరాలనుంచి బాధ కలుగజేస్తోంది.

కాని యిప్పుడు మామూలు ఆహారంపుచ్చుకుంటున్నారు.

వర్కింగుకమిటీ సభ్యులు అరెస్టుచేయబడినవారి నుండియు వారిలో 5 గురికి తూకంతగ్గింది. ముగ్గురికి తూకంహెచ్చింది. మిగిలినవారికి తూకం యథాప్రకారంగానే ఉంది. గత సంవత్సరం ఒక్కరికిమాత్రమే తూకం తగ్గింది.

బద్రీదత్తో పాండేగారు అడిగిన ప్రశ్నకు యీక్రింది సమాధానమివ్వబడెను.

అనారోగ్య కారణంవల్ల సరోజనీనాయుడుగారున్నూ డా॥ పి. సి. ఘోషుగారున్నూ మాత్రమే విడిచిపెట్టబడిరి. ఇతరుల విషయంలోకూడా అటువంటి కారణాలవసరములుంటే వారినికూడా విడిచిపెట్టడమనను. ప్రస్తుతం యీ నిర్బంధితులకు



నాయకత్రయ తాపత్రయం!

సమావేశ అంతర్యాన్ని గురించి అమెరికన్ విలేఖరి వ్యాఖ్యానం

లండను, ఫిబ్రవరి 9: నల్లసముద్ర తీరాన జరుగుతున్న నాయకత్రయ సమావేశంలో ఏ విషయాలను గురించి చర్చిస్తున్నదీ అమెరికను వ్యాఖ్యానాలవల్ల చూచాయగా తెలుస్తున్నదని "యునైటెడ్ ప్రెస్" విలేఖరి వ్రాస్తున్నాడు. సుప్రసిద్ధ అమెరికను పత్రికా విలేఖరి డాంటన్ వాకర్ ముగ్గురు నాయకుల సమావేశాన్ని గురించి ఇలా తెలియజేస్తున్నాడు: పశ్చిమ యూరప్‌లో పోరాట్యాలను ఇచ్చేపక్షంలో అందుకు బదులు భర్తీగా జపాను పై యుద్ధంలో రష్యా కూడా పాల్గొంటుందని స్టాలిన్ బేరం పెడుతున్నట్లు తెలుస్తున్నది. మెడిటరేనియన్ ప్రాంతంలో బ్రిటిషు తన అధికారంయథాప్రకారం వుంచుకోవాలని చర్చిల్ బట్టినట్లయితే, పసిఫిక్‌లో అమెరికన్ ప్రాజాపత్యం వుండాలని రూజ్వెల్టు ప్రధాని చర్చిల్‌ను కోరుతున్నట్లు కనిపిస్తుంది. ఈ విధంగా ముగ్గురు నాయకులు ఎవరి వాంఛలను వారు పరస్పరం వ్యక్తీకరించుకుంటున్నారు. ఈ బేరసారాల ఫలితంగా భావి శాంతి వ్యవస్థస్వరూపం ఏవిధంగా తేలబోతున్నదో వేచివుండేగాని బోధపడదు.

బ్రిటనుకు రమ్మని అహ్వానం:

రూజ్వెల్టు ఆమోదం

లండను, ఫిబ్రవరి 10: గ్రీకుబ్రిటుకు ప్రాంతంలో లండనుకు రావలసిందని వచ్చిన ఆహ్వానాన్ని ప్రెసిడెంటు రూజ్వెల్ట్ అంగీకరించాడని 'యునైటెడ్ ప్రెస్' విలేఖరి వ్రాస్తున్నాడు. యెప్పుడు వీలైతే అప్పుడు బ్రిటనుకు రావలసిందని బ్రిటిషురాజు రూజ్వెల్టును ఇదివరకే ఆహ్వానం పంపించాడు. రాజు తరపున ప్రధాని చర్చిల్ పాత ఆహ్వానాన్ని తిరిగి ఇప్పుడు పునశ్చరణ చేశాడు. నాయకత్రయసమావేశం పూర్తికాగానే రూజ్వెల్టు బ్రిటనుకు వస్తాడని ఇటీవల కొన్ని వారాలగా బ్రిటనులో కొన్ని ఏర్పాట్లు వైశాల్యం జరిగినవి.

ఘోరం పత్రికధరావతు

హైకోర్టు తీర్పు

బొంబాయి, ఫిబ్రవరి 9: ఘోరం వారపత్రికను 2000/- రూ ధరావతు చెల్లించమని బొంబాయి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును బొంబాయి హైకోర్టువారు త్రోసిపుచ్చినారు.

అట్టి చిమూరుకేసులో 16 గురు ముద్దాయిల ఉరిశిక్షను గురించి ఘోరం పత్రికలో వ్యాసం వ్రాసినందున ధరావతు అడిగినారు. ఉరిశిక్ష రద్దు చేయమని వ్రాసినారే గాని ముద్దాయిల చేష్టలను అమోదింపలేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

ఇంగ్లండ్ దక్షిణభాగంపై జర్మన్ విమానాల దాడులు

లండన్, ఫిబ్రవరి 9: ఇంగ్లండ్ దక్షిణభాగంపై నిన్న అగ్రోదయం లగాయతు ఇవ్వాళ ఉదయం 7 గంటలవరకూ జరిగిన జర్మన్ విమానాలదాడులవల్ల ప్రాణనష్టం అస్వల్పం కలిగినట్లు తెలుస్తోంది.

జాతీయ సమరాంగణం

రద్దుచేయడంకంటే మంచిపని మరొకటిలేదని అసెంబ్లీలో సూచన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఇవాళ అసెంబ్లీ సమావేశంలో చర్చలు బాగున్నాయి. సర్ యామిన్ ఖాన్ గారూ సర్ సుల్తాన్ అహమ్మద్ గారూ రాజీపడి జాతీయయుద్ధరంగం గురించిన తీర్మానాన్ని చర్చకు రానవసరం లేకుండా చేయాలనుకున్నారు అని కనుగొన్నారు. ఇదంతా గురించిన ప్రభుత్వ నిర్ణయాన్ని చర్చించడానికి అధికార కార్యక్రమం వినియోగించడంలేదు సభానాయకులు అందుకు పూర్వగోతీరు. ఫలితం చర్చ తిరిగి ప్రారంభం అయింది. జమ్నాదాస్ మెహతాగారికి కాంగ్రెసుపై నుల్లా దెబ్బలు తగిలినట్లు విసరడానికి అవకాశం దొరికింది చర్చలల్ల. అయితే ఆయన ఉపన్యాసం సాఫీగా సాగలేదు. సామి వెంకటాచలం చెట్టిగారూ, సర్దార్ శాంతసింగ్ గారూ తిరిగి జమ్నాదాసుగారిపై విసుర్లు విసిరారు. సర్ కవాజీ, గియాసుద్దీన్, హుస్సేన్ భాయ్‌లాల్జీ కైలాస్ బిహారీలాల్ గార్లు ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు. కాని ముస్లిం లీగువారు అస్సాంనందు కొత్తగా యెన్నుకోబడిన సభ్యుణ్ణి నిలబెట్టారు. ఈ పక్షం అంతా అధికారులమయంవి డబ్బు ఎలా దుబారా అవుతూవుంది అను భావాలను వివరిస్తూ ఘాటుగా మాట్లాడారు. చర్చ ముగియకముందే విరామ తీర్మానంపై చర్చ జరుగవలసివచ్చింది. ఈ తీర్మానంపై చర్చ ముగ్గురు అధికార సభ్యులనుద్దేశించి జరగడం ప్రారంభం అవుతుంది.

వివరాలు

నేషనల్ వార్ ఫ్రంటుకే కాంగ్రెసు సంఘంఅనీ, ప్రభుత్వ అనుకూలయత్నాలకూ, ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పత్రికలకే డబ్బు ముట్టు చెప్పుతూవున్నారనీ సర్దార్ మంగల్‌సింగ్ గారన్నారు. ప్రభుత్వ సభ్యులేదో మార్పు చేస్తామంటున్నారు గాని అందుకు సభ పూర్వశోకపూర్తిగా రద్దుచేయమని తీర్మానించవలసిందని హెచ్చరించారు.

ఒక్క జాతీయప్రభుత్వమే సరియైన "యుద్ధరంగాన్ని" నిర్వహించగలదనీ, ప్రతీ "ఫ్రంటు" పట్టి బూటకం అనీ కేవలం అబద్ధాలోరుల కూటం అనీ కాంగ్రెస్ సభ్యులు బద్రీదత్ పాండేగారన్నారు. కేవలం మంచిగడ్డి తిస్తాం అనీ, తిరిగి పెడతామనీ సైన్యంలో చేర్చినే అలాంటి సైన్యం అచ్చగా డబ్బుకు పనిచేసేదికాక ఏమవుతుందని ప్రశ్నించారు.

నేషనలిస్టుపార్టీ సభ్యులు కైలాస్ బిహారీలాల్ గారు మాట్లాడుతూ ఇందువల్ల లాభించే వాళ్లకు పనికల్పించకపోతే వారంతా మత కలహాల్లోనూ, జేబులు కొట్టడంలోనూ తిరుగుతూ వుండేవారనీ పిల్లంతా కార్లల్లో దూరశ్రవణ యంత్రాలు పెట్టుకు తిరుగుతూ వుంటే ప్రమాదం ఏమవుందని ప్రశ్నించారు.

ప్రత్యేక సాయుధ పోలీసు ప్రచారానికి సంస్థ ఉపయోగపడ రాదంటూ, కాంగ్రెస్ యుద్ధనిధి విమర్శించారు సర్ కవాజీ జహాంగీర్ గారు.

జమ్నాదాస్ మెహతాగారు "నేషనల్ వార్ ఫ్రంటు" ఉండాలంటూ ఉపన్యాసం చేసినారు. క్షణక్షణం సభ్యులు అడ్డుతగులుతూనే వున్నారు. భారత సైనికులు కేవలం డబ్బుకోసం పోట్లాడేవారే అనే వాదాన్ని విమర్శిస్తూ యుద్ధంకొరకు 20 లక్షల మంది భారతీయులు ముందుకు వస్తే కాంగ్రెస్ లేక "సంకోచేజ్" కార్యక్రమానికి రెండులక్షలు: దిసైనా తయారు చేయలేకపోయిందే అన్నారు.

ముస్లింలీగ్ సభ్యులు బసీర్ చౌదరి గారు తమ నేషనల్ వార్ ఫ్రంటు నాయకుడుగా ఉన్నప్పటి అనుభవాలను చెప్పినారు. అస్సాంలో ఈ పక్షపాతం రెండు పత్రికలకు డబ్బుఇచ్చి నడిపిస్తూవుందనీ, ఏ లైబ్రరీలో పట్టినా "వాటిని" చూచి దిక్కులేక ఏదో మూల పారవేసివుండేదనీ ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకరాగా, ఆ పత్రికలను చదివి వినిపించడానికి జీతం ఇచ్చి ఒకమనిషిని ఏర్పాటుచేసినారనీ, దీపం ఖర్చు గది ఖర్చు ఇచ్చేవారనీ అయినా వినడానికి ఒక్క పురుషైనా వచ్చేవారు కారనీ అన్నారు.

వెంకటాచలం చెట్టిగారు ఈ ఘటు ఏమి సాధించిందనీ దీన్నింకా ఇలా వుంచడం ఏమి ప్రయోజనం అనీ అడిగారు. ప్రభుత్వప్రచారాన్ని అర్థంచేసుకున్నవాళ్లు బాగా అర్థం చేసుకున్నారనీ వాళ్లు చెప్పేది ఒక్కటి ఎవ్వరూ నమ్మటం లేదనీ చెప్పారు. ఈ "వార్ ఫ్రంటు" కాంగ్రెస్ ప్రాతిపదికన్నాన్ని సమర్థిస్తూ కాంగ్రెస్ యుద్ధకృషికి వ్యతిరేకం కాదన్నారు జమ్నాదాస్ కవజీగారు కాంగ్రెస్‌పై గావించిన ఆరోపణల్లో కొత్త ఏమీలేదనీ ప్రభుత్వం ఇన్నాళ్లుగా చేస్తూవుంది అదే అనీ అన్నారు. కాంగ్రెసు భారంతా ఫాసిజానికి, నాజీజానికి వ్యతిరేకమనీ, కాంగ్రెసు కోరుతూవుంది ఇండియాను కూడా స్వతంత్ర దేశంగా పరిగణించమనే అనీ విమర్శకు లందరూ విస్మరించారన్నారు.

చర్చ ముగిసిపోలేదు ఇంతలో విరామ తీర్మానంపై చర్చ జరిగింది. ఆనంతరం సభ మర్నాటికి వాయిదాపడింది.

ఝుకోవ్ సేనల సంసిద్ధత

త్వరలో బర్లిన్‌పై విజృంభణ: స్టెట్టిన్-స్టార్‌గార్ట్ రైలుమార్గానికి ప్రమాదం

మాస్కో, ఫిబ్రవరి 9: బ్రెస్లావు 34 మైళ్ల వాయవ్యంగా వున్న నైయినావట్టణంపట్ట ఓడర్ నదిని దాటిన మార్షల్ కోనివ్ సేనలు కొత్త ముట్టడి ప్రారంభించి సార్బ్‌విట్జ్ అనే పట్టణాన్ని ఆక్రమించుచున్న వని జర్మన్ వార్తా సంస్థ మిలిటరీ విలేఖరి కర్నల్ ఎర్నెస్ట్ ఫాన్ హామర్ తెలియజేస్తున్నాడు. ఈ పట్టణం నైయినాకు 10 మైళ్ల దక్షిణంగా వున్నది.

దక్షిణదిశగా పురోగమించి, లీపిట్జ్-ఎగువ సైలీషియాల మధ్య వున్న రహదారిని, రైలు మార్గాన్ని సరికిపేయాలన్నదే రష్యనుల సంకల్పం.

వాయువేగంతో పురోగమిస్తున్న సోవియట్ సేనలు స్టెట్టిన్‌కు 15 మైళ్లకు తక్కువదూరంలో వున్నవి. స్టెట్టిన్ - స్టార్‌గార్డ్ రైలుమార్గానికి ప్రమాదం ఏర్పడింది.

బాల్టిక్ తేలుపట్టణమైన స్టెట్టిన్‌దిశగా గత 24 గంటలలో రష్యన్ సేనలు ఆగ్రుత్తమైన పురోగమనం సాగించినవి. పోమరేనియా లోనూ, పోలిష్ కారిడార్‌లోనూ వున్న అపారమైన జర్మన్ సైన్యం కత్తెర బోనులో పడిపోయే ప్రమాదం సంభవించబోతున్నది. కొన్ని సోవియట్ సేనలు సార్‌గార్టుకు 10 మైళ్ల దూరంలో చేరినవి. నేపట్లేసు ఉత్తరంగా మార్షల్ ఝుకోవ్ ఓడర్ నది ఒడ్డున ఏర్పాటు చేసుకున్న స్థావరం చాలా ప్రధానమైనది. ఇక్కడ వున్న శత్రుసేన లన్నిటినీ తుడిచివేసిన తర్వాత, ఇది దాదాపు దుర్భేద్యమైన స్థానంగా పరిణమిస్తుంది అప్పుడు, జర్మనీ రాజధానిపైకీ, స్టెట్టిన్ పైకీ ఝుకోవ్ దళాలు నిశ్శంకలంగా విజృంభించడానికి వీలుకలుగుతుంది. రష్యన్ సేనలు ఈ ప్రాంతంలో ఏక్షణంలోనైనా విజృంభించవచ్చు. ఓడర్‌కు తూర్పునా, క్యూస్ట్రిన్, ఫ్రాంక్ ఫర్టులమధ్య జర్మనులు ఇక నిలవి పోరాడలేరు.

ఝుకోవ్ సేనల సన్నాహం

మధ్య రంగంలో మార్షల్ ఝుకోవ్ సేనలు జర్మనీ రాజధానిపై ఒక్కుమ్మడిగా ముట్టడి సాగించడానికి సమాయత్తపడుతున్నవి.

బుడాపెస్టులో ఇప్పటికీ యుద్ధం సాగుతున్నదని జర్మన్ ప్రకటన. పోలిషార్ ప్రాంతంలో రష్యనుల స్థావరాలు విస్తరింప కుండా తమ సేనలు చేయగలిగినదని కూడా ఇదే ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఎల్బింగ్‌పై చర్చబంధం

విస్తులానదిపైవున్న జర్మన్ రేవు ఎల్బింగ్‌ను రష్యన్ సేనలు చుట్టుముట్టినవని నేటి సోవియట్ ప్రకటన తెలియజేస్తున్నది.

కేంద్రప్రభుత్వంపై అభిశంసన తీర్మానం

దక్షిణాఫ్రికామీద వాణిజ్యాంక్షలు అమలుజరుపనందుకు

భారతశాసనసభలో ప్రతికూలపక్షముల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నేషనల్ వార్ ఫ్రంటును రద్దుచేయాలనే యామిన్ ఖాన్ గారి తీర్మానంపై చర్చ నుగ్గుతేలు విషయ తీర్మాన ప్రతిపాదన కాలం (సాయంత్రం నాలుగు గంటలు) ఆరన్నా కాగానే లాల్చంద్ నవల్రాయ్ గారు దక్షిణాఫ్రికాపై ఇండియా ప్రభుత్వం వాణిజ్యాంక్షలప్రయోగింప లేకపోయినందుకు ప్రభుత్వ చర్యపట్ల ఆక్షేపణ తెలపటానికి ఒక అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించినారు. తీర్మానం అసెంబ్లీచే అంగీకరింపబడింది.

ప్రభుత్వం తన విధిని నిర్వర్తింపవలసిన ప్రభుత్వాన్ని ఖండించడానికి సభ్యులకు జీంకే అధికారం హక్కులేదంటూ నవల్రాయ్ గారు తమ తీర్మానాన్ని ప్రతిపాదించినారు. లండనులోని ఇండియా ఆఫీసు ఈ విషయమై చర్చించినప్పుడు కామన్వెల్తు రిలేషన్స్ సభ్యులు ఖరేగారు పెద్ద కథుర్లు చాలా చెప్పారనీ ఇంతవరకూ ఏమీ జరగలేదనీ, ఇందు విషయమై దేశంలో అభిప్రాయం చాలా తీవ్రంగా వుందనీ నవల్రాయ్ గారు తెలిపినారు.

గోవింద దేశముఖ్ గారు మాట్లాడుతూ ప్రతీకారం చట్టాన్ని అమలుపరుస్తామని ప్రభుత్వం సభకు క్రిందటి దఫా హామీ ఇచ్చికూడా అపని చేయడానికి భయపడుతూ వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం దెబ్బతీనే ధోరణిలో లేదు సరిగదా విజ్ఞాపనలను చేసికొని స్థితిలో పడినదనీ వీటన్నింటినీ యూనియన్ ప్రభుత్వం ఖాతరు చేయనే లేదనీ దేశముఖ్ గారన్నారు. వాణిజ్యాంక్షల ప్రయోగినీ యుద్ధకృషికి భంగంకలుగుతుందనే మాటే వస్తే యుద్ధకృషి అన్ని దేశాలకూ సంబంధించిందనీ, ఆ విషయమై సంకోచం వదలి నడుంగట్టి రణరంగంలో దిగవలసిందనే ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఆఫ్రికాలోని భారత హైకమీషనర్‌ను పిలిపించివేయాలన్నారు.

పెనుకదక్షిణాఫ్రికాలో హైకమీషనర్ గా వుండి వచ్చిన సర్ రజా అలీ గారు ప్రసంగిస్తూ అక్కడి భారతీయుల స్థితి ఘోరంగా వుందనీ, వాణిజ్యాంక్షల ప్రయోగించక ప్రభుత్వం కాలయాపన చేయరాదనీ, ఆఫ్రికాకు పయనం కానున్న హైకమీషనరును ఆపవలసిందనీ హెచ్చరించారు. దక్షిణాఫ్రికా ఇంచుమించు యావ

గంటలపంచాంగం

తారణ సం॥ మాఘ బ॥ చతుర్దశి 1945 సం॥ ఫిబ్రవరి 11 ఆదివారం

ఆ॥ చతు రా 2-17 ఉ సా ప 12-36 వర్జ్యం సా 4-31 మొ 6-4 కు.

బ॥ అమా॥ ఫిబ్రవరి 12 సోమవారం

సో॥ అమా రా 12-43 శ్రవ ప 12-0 వర్జ్యం ప 3-51 మొ 5-23 కు.



ఆంధ్రపత్రిక

తారణ సం॥ మాఘ బ॥ చతుర్దశి — ఆదివారము

అంతులేని దుర్వ్యయం

యుద్ధమన్నది ఎన్ని అకార్యాలనైనా కప్పిపుచ్చుతుంది. యుద్ధ ప్రచురణశాఖలో జరిగిన దుర్వ్యయాన్ని గురించి భారత శాసనసభలో శ్రీ టి. యస్. అవినాశలింగం చెట్టిగారు రుపపాదించిన తీర్మానంమీద దీర్ఘమైన చర్చ జరిగింది. యుద్ధపరిస్థితి అనే నెపంపైన ఆయా ప్రభుత్వశాఖలలో జరిగిన అక్రమాలను అధికారేతర సభ్యులనేకులు నిస్సంకోచంగా బయట పెట్టారు. స్కీయూరోపియను వర్గానికి చెందిన మార్టిమర్ గారు తప్ప ఈ అక్రమాన్ని సమర్థించిన వారొక్కరైనా లేరు. చివరకు ప్రభుత్వ సభ్యులు సర్ జెరిమీ రైస్‌మనుగారు సైతము శ్రీ అవినాశలింగం ప్రభృతులు తెలియజేసిన అనేక ఆరోపణలను అంగీకరించక తప్పిందికాదు. అంగీకరించక గత్యంతరమూ లేదు. ఎందుచేతనంటే సభ్యులుదాహరించిన ఆరోపణలు యావత్తూ ప్రభుత్వాధికారియైన ఆడిటరు జనరలుగారు కనిపెట్టి తమ నివేదికలో ప్రకటించినట్టివేగాని నిరాధారమైన వొట్టిమాటలు కావు. యుద్ధప్రచురణశాఖా విషయంలో నేమి, బర్మా కాందిశీకులకు బత్తాలివ్వటంలో నేమి తప్పుడు లెక్కలనేకం బయట పెట్టబడినవి.

జపాను హిందూదేశం మీద దండెత్తటానికి సిద్ధంగా వున్నదనే భ్రమచొప్పున 1942 లో బెంగాలు ప్రభుత్వం వారవలంబించిన పద్ధతులవల్ల ఎంతటి అరాచక పరిస్థితు లేర్పడినవో శ్రీ కె. సి. నియోగిగారు వివరించారు. శత్రువుకు ఉపకరించవచ్చు నన్న మిషపై పడవ లొక్కటే కాదు, ప్రజలనుంచి సైకిళ్లు మొదలుకొని ఏనుగలవరకు తీసుకొని పోబడినవి. అనంతరం వీటి విషయమేమైనదీ అంతూ పొంతులేదు. విమానాశ్రయాల నిర్మాణానికిగాను భూములకు పరిహారమివ్వటంలో లక్షల కొద్ది పెద్ద మొత్తాలకు రసీదులు లేకపోవటాన్ని ఆడిటరు జనరలుగారే ఆక్షేపించారు. వీటన్నిటికంటె కూడా అతి విచిత్రమైన విషయ మొకదానిని ముస్లిం లీగు సభ్యులొకరు బయట పెట్టారు. ఆసాము రాష్ట్రంలో కొన్ని లక్షలు ఖర్చుచేసి ఒక వంతెనను నిర్మించినట్టున్నూ, దేశరక్షణ కారణాల వల్ల అనంతరం ఆ వంతెనను నిర్మూలనం చేసినట్టున్నూ లెక్కపుస్తకాలలో చూపించబడింది. కాని వాస్తవంగా వంతెనంటూ ఒకటి నిర్మా మూ కాలేదు: అనంతరం నిర్మూలించబడనూ లేదు! దాదాపు అరవైకోట్ల రూపాయలను విమానాశ్రయాలకు గాను ఖర్చు చేసి, ఆ ఖర్చు మొత్తమంతా భారతదేశాన్నే భరించమనడమూ, ఆడిటుశాఖను గాని, అసెంబ్లీవారిని గాని ఈ విషయంలో సంప్రదించకపోవటమూ ఏ విధంగా చూచినా సమర్థనీయమనిపించుకోదు.

పోనీ, ఈ వెచ్చింపబడిన వేమైనా చిల్లర మొత్తాలా అంటే ఒక్క బెంగాలు ప్రభుత్వం వారి చేతుల్లో ఈ విధంగా తారుమారైన మొత్తంమాత్రం మూడు కోట్ల రూపాయలకు తక్కువ లేదు. ఇంతవరకు బయటపడిన దానినిబట్టి దేశం మొత్తంమీద ఇంకెంతటి అకార్యకరణం జరిగిందో వూహించుకోవచ్చు. ఈ ఖర్చంతా అసాధారణ పరిస్థితులలో జరిగిందనిన్నీ, మామూలుగా మెలగ దగినంత జాగరూకతతో మెలగటానికి సాధ్యం కాక పోయిందనీ ప్రభుత్వంవారు సమాధానం చెప్పి తప్పుకొనటానికి ప్రయత్నించవచ్చునని శ్రీ నియోగిగారు ముందుగానే హెచ్చరించారు. నియోగిగారూహించినట్టు ఆర్థిక సభ్యులు ఈ సమాధానంమీద కొంతవరకు ఆధారపడక పోలేదు. కాని, అప్రతిహతమైన ఆడిటరు జనరలు రిమార్కులను కాదనటానికి ప్రభుత్వంవారికి ఆధార మెక్కడ? అందుచేత ఆర్థిక సభ్యుడు శ్రీ అవినాశలింగంగారి ఉపపాదనను ఆమోదించడంలో సమయోచిత బుద్ధిని కనబరిచినాడని చెప్పవచ్చు. ఐనప్పటికీ, ఇట్టి అక్రమాలు ఇకముందైనా జరగకుండా కట్టుదిట్టం చేసేటందుకుగాను సర్ జెర్ మీ రైసుమన్ గారు తృప్తికరమైన సూచనలేమీ చేయలేదు. ఆర్థికశాఖను బలపరిచి, వ్యయ మొనర్చునట్టి వివిధశాఖలను - అదుపు ఆజ్ఞలలో వుంచేటందుకై అధికారేతర సభ్యులతో ఒక సంఘాన్ని నియమించవలసినదని శ్రీ రంగాగారు చేసిన సూచనను గాని, తదనుగుణమైన మరొకమార్గాన్ని గాని ప్రభుత్వ సభ్యుడు ఆమోదించి వుండవలసింది. ప్రభుత్వంవారికమీదటనైనా అధికారేతరసభ్యుల సహకారాన్ని ఎక్కువగా పుచ్చుకొని, ఈ విపరీత పరిస్థితిని తుదముట్టించుతారని విశ్వసిస్తున్నాము.

రాప్తాడు ఖూనీ

అనంతపురం, ఫిబ్రవరి 8: అనంతపురం తాలూకా రాప్తాడు గ్రామమునద్దర వ తేదీ ఉదయము ఒక ఖూనీ జరిగినది. పాలకుల నుండి గడ్డివేసుకొని బందుతోలుకొని వచ్చుచుండిన ముస్లరు రైతులను కొంతమంది అడ్డగించి, ఆయుధములతో కొట్టిరనియు తత్ఫలితముగ ఒక యువకుడు మరణించె ననియు, ఇంకను కొందరు గాయములు తగిలి చికిత్సలో నున్నట్లును తెలియుచున్నది.

బొంబై ఆంధ్ర యువజనసంఘం

అతిథి సత్కారం

బొంబై ఆంధ్ర యువజన సంఘంవారు పిఠాపురం మహారాజ కుమార్ గారికి, గొల్లపల్లి రాజా అప్పారావు బహదూర్ గారికి, డాక్టరు లంకా సుందరంగారికి, యస్. శ్రీహరిరావుగారికి ఆదివారంనాడు భాల్సా కాలేజి హాలులో విందుచేశారు. కె రాజగోపాల స్వామిగారు అతిథులను వచ్చినవారికి పరిచయంజేశారు.

ఆంధ్రదేశం వేరేరాష్ట్రంగా ఏర్పడితే ఆర్థికాభివృద్ధికి ఎంతైనా అవకాశం ఉంటుందని లంకా సుందరంగారన్నారు. ఆంధ్ర యువజనసంఘంవారి వైజ్ఞానిక, కాలక్షేపాలను అభినందించారు. సంఘం వారి వార్షికగణము, కమారి సత్యవతిదేవి సంగీతకచేరీ జరిగెను.

భూమిపరిశ్రమ బ్యాంకుల సభ

మద్రాస్, ఫిబ్రవరి 10: నేడుదయం 11 గంటలకు కేంద్రభూమి, తనభూ బ్యాంకు భవనంలో రత్నసభాపతి మొదలియారుగారి అధ్యక్షతను జరిగింది. సర్ నార్మన్ స్టాతీగారు ప్రారంభోత్సవంచేసినారు. శ్రీ కొత్తి రామమూర్తిగారు కీ॥ శే॥ రామదాసుపంతులుగారి చిత్రపటావిష్కరణచేసిరి.

కాలక్షేపం

"భాగ్యవంతుల పాలకు - పంచదార
ఊరి పేదల గంగికి - ఉప్పగల్లు
అన్యదేశంబు లంపంగ - నయ్యెనకట."

తల్లి పాలతో పెరిగిన బిడ్డ ఎంత బాగా పెరుగుతుందో, మజ్జాపాలతో పెరిగే బిడ్డ ఎంత దుర్బలంగా ఉంటుందో పిల్లలను పెంచినతల్లిదండ్రులకు తెలిసిన విషయమే. మాతృభావంలో చదువు నేర్పడం కూడా తల్లి పాలతో పెంచడం వంటిదే. చేతితో కడికి చేవగ్గంమీద నేసినబట్ట కట్టుకొనడం కూడా తల్లి పాలతో పెంచినట్లుగా జాతికి జీవకళ యిస్తుంది. స్వదేశాభిమానం నూరిపోసే టటువంటి సజాతీయ విద్య సవ్యంగా పిల్లలకు బాల్యంనుంచీ బోధిస్తే, ఆత్మగౌరవంతో, అఖండ పౌరుషంతో సింహపుపిల్లలు లాగున తయారవుతారు. కాని, విదేశీయవిద్య నూరిపోస్తూ ఉంటే పరాభిమానం, పరాశ్రయం ఎక్కువై పోతుంది. పరాశ్రితుడంటే బానిస పరాశ్రితజాతి బానిసజాతి - తల్లి పాలతో పెరిగి, మాతృదేశం ఆరాధించి, స్వదేశవస్తుదీక్షతో పెరిగి మాతృభావంలో పద్యలు నేర్చినవానికి నిజంగా జగజ్జనని సాక్షాత్కారం అవుతుంది. రవీంద్రనాథ ఠాకూరు మహాశయునకు అటువంటి సాక్షాత్కారం శాంతినికేతనంలో విశ్వభారతిలో అయింది ఆ విధంగా పిల్లలు ఏదేశంలో పెరుగుతూ ఉంటారో "అచట బుట్టిన చిగురుకొమ్మైన చేవ."

* * *

జీవితం సంపూర్ణంగా విశ్వాసం పొందాలంటే, ఒక్కటే కొండగుర్తు సూత్రం ఉంది. ఏవిషయం లో యెంతవరకు మనిషికి పరాశ్రితం యెక్కువైపోతుందో, అంతవరకు అంత మేరకు ఆత్మవికాసం తగ్గిపోతుంది. కుళాయిలో నీళ్లు వస్తేనేగాని బస్తీలో మంచినీళ్లు లభించవు. పెరటిలో బావినీళ్లు యెప్పుడుకావాలంటే అప్పుడు తోడుకొనగా నేగవానికంటే కుళాయినీళ్లు నమ్ముకొనే బ్రతికేవాడు పరాశ్రితుడు. అస్వతంత్రుడు పరతంత్రుడు. విద్యుచ్ఛక్తి కంపెనీవారు విద్యుచ్ఛక్తి సప్లయిచేయని రోజున చీకటింట్లో పరుండవలసిన అవస్థ పరాశయం. తన యింట్లో తాను చమురు దీపం వెలిగించుకొనడం స్వాతంత్ర్యం ఈవిధంగా గ్రామవాసికంటె బస్తీవాసి బ్రతుకు పరాశ్రయమైన బ్రతుకు.

* * *

బస్తీలలో ఉండేవాళ్లు గ్రామాలలో పున్నవాళ్లకంటె యెక్కువ సుఖపడుతున్నారనే భ్రమమాత్రం గ్రామవాసులలో చాలా యిందికి ఉంది. కమ్మని పెరుగు, చిక్కనిపాలు అంటే ఏమిటో అనుభవించి యెరగని అదృష్టహీనులు అత్యధికంగా ఉన్నారు చెన్నపట్టణంవంటి మహానగరాలలో.

* * *

మదరాసు నగరంలో హోటళ్లకు పాలు సప్లయి అవుతున్నాయి. కాని, గర్భిణీస్త్రీలకు పసిబిడ్డలకు కావలసినపాలు సరిగ్గా సప్లయి కావడంలేదు. కనుక హోటళ్లకు విదేశీ డబ్బాపాలున్నూ, పాలపిండియున్నూ తెప్పించి సప్లయిచేసి, హోటళ్లకు లభించే ఆవుపాలను గర్భిణీస్త్రీలకు, బిడ్డలకు సప్లయి అయ్యేటట్లు ఏర్పాటుచేస్తే మంచిదని మద్రాసు కార్పొరేషను మేయరుగారు సివిలు సప్లయి కమీషనరుగారికి వ్రాశారు. కాని, విదేశీ డబ్బాపాలున్నూ, పాలపిండియున్నూ ఈయుద్ధ సమయంలో సప్లయి కాదన్నారు. మద్రాసులో పాలసప్లయి అభివృద్ధి చెయ్యాలంటే, వెంటనే ఫసువులకు తెలకపిండి, వేరుశెనగపిట్టు, పత్తివిత్తులు ఎక్కువగా మేతపెట్టి మేపవలసినదన్నారు. ఆ విధంగా చేస్తే ఉన్న పశువులే యెక్కువ పాలు ఇస్తాయన్నారు. మేము చేయగల సహాయమేమీ లేదని ఆమాటకుఅర్థం.

* * *

కాని మద్రాసులోని పాలవాళ్లు అంతకన్నా ఎక్కువ కుశాగ్రబుద్ధులు. సజీవమైనదూడలు లేకపోయినా, చేతిచెయ్యాలతోనే చెంబులునిండా పాలుపితికేసమర్థులు. ఎక్కువపాలుసప్లయి కావాలంటే, ఇది వరలోవలె పాలల్లో నీళ్ళు కలపకుండా, నీళ్లల్లోనే పాలుకలుపవచ్చు నన్నారు. తెల్లని వన్నీ పాలుగా అమ్మగ మవుతూనే ఉన్నాయి. తెలగపిండి మేత పెట్టవలసిన నిర్బంధం వారికేమీలేదు.

* * *

అయినా, తల్లిపాలు తక్కువైతే, అందు మూలంగా పసిబిడ్డలకు పోత పాలు పోయవలసివస్తోంది గనుక తల్లులకేమైనా మందు లిప్పించి బిడ్డలకు పాలు సప్లయి చేయించి, యీ సమస్య పరిష్కరించవచ్చు. కాని యీ చిన్న ఉపాయం పెద్ద అధికారులకు స్ఫురించలేదు. పాలు సమృద్ధిగా లేక కడగండ్ల పాలైన బస్తీ బ్రతుకు ఇది.

దేశమంతా కాంగ్రెసుపక్షం

కాంగ్రెసు అభ్యర్థి విజయం ప్రభుత్వానికి కనువిప్పు

శ్రీ తిరుమలరావుగారికి మదరాసు నాయకుల ప్రశంసలు

చెన్నపురి, ఫిబ్రవరి 10: శ్రీ తిరుమలరావుగారి విజయం కాంగ్రెసు విజయమే ననిన్నీ, స్వపరిపాలన నిర్మించేవరకు కాంగ్రెసు అభ్యర్థికి తప్ప మరొకరికి గెలుపుం దదనిన్నీ, శ్రీ తిరుమలరావుగారు స్టేటు కౌన్సిలుసభలో యువజనోత్సాహాన్ని ప్రవేశపెట్టుతారనీ ప్రశంసిస్తూ నిన్న సాయంత్రం 'వుడ్‌లాండ్సు' లో జరిగిన విందు సందర్భంలో శ్రీ సి. రాజగోపాలాచారి, సర్ యస్. గోపాలస్వామి, కె వెంకటస్వామినాయుడు ప్రభృతులు ఉత్సాహపూరితమైన ప్రసంగాలు చేశారు. మేయరుగారు సభకు అధ్యక్షతవహించారు.

శ్రీ కె. వెంకటస్వామినాయుడు

ఇది చాలా సభాసమయం. తిరుమలరావుగారి విజయం జగద్విఖ్యాతమైంది (వినండి వినండి.) ఈ ఓటర్లది చాలా విచిత్ర ప్రకృతి. (నవ్వు) ఈయన అంతగా తిరగనూ లేదు. ఆయన నెన్గుతారా, నెన్గరా యింత అఖండమైన విజయం సంభవమా అని నేను జంకేనమాట నిజం. ఆయనకు కలిగిన అద్భుత విజయంతో కాంగ్రెసు ప్రజల్లోగల అచంచల విశ్వాసం మళ్ళీ ఒకసారి ప్రకటితమైంది. దీని అర్థం ఏమంటే ఈ ప్రభుత్వం పోవాలి. ప్రజాప్రభుత్వం రావాలి అని. భారత ప్రజలనైజమక్కయిన స్వరాజ్యాన్ని యిక ఆలస్యించలేరనీ, ఈ పని వారెంత త్వరగా చేస్తే, నలుగురిలో వారిమర్యాద అంతగా నిలుస్తుందనీ ఈఎన్నికవిజయంబోధిస్తోంది. మద్రాసు పౌరులగూడా కాంగ్రెసుకు యెస్సనూ నమ్మిన బల్లేనని బుజువు చేశారు (హర్షం) ఇక తిరుమలరావుగారి త్యాగం, జ్ఞానార్తి, రాజకీయపరిజ్ఞానం చాలా గొప్పది. వారి భారాన్ని గూర్చి వారికి నేను చెప్పనవసరంలేదు. (హర్షం)

సర్ ఎస్. గోపాలస్వామి అయ్యంగార్

అఖండ విజయులైన తిరుమలరావుగారిని ముందు అభినందిస్తున్నాను. గల్లుగురు ప్రత్యర్థులు డిపాజిట్లుగూడా కోల్పోయారంటే ఇక వారివిజయాన్ని వేరే వర్ణించనవసరంలేదు. (హర్షం). ఈ విజయ కాంగ్రెసు దేనని తిరుమలరావుగారన్నారు. నుమ్మాటికీ ఆమాట నిజం. వెనక కాంగ్రెసుగనుక అభ్యర్థిని నిలబెట్టిఉంటే ఇప్పుడేనేను స్టేటుకౌన్సిలులో ఉండేవాణ్ణికాను కాంగ్రెసువారు అభ్యర్థిని పెట్టిరని తెలుసుకునే నేను నిలచాను. ఆసభలో పనిచేయడం మంగా ఉంటుందని చెప్పను. అదేదో నిరుత్సాహప్రపంచంగా ఉంటుంది. నేను వెళ్లేసరికి అక్కడి వాళ్లందరిలోకి నేనే చిన్నవాణ్ణేమో ననిపించింది. (నవ్వు) ఇప్పుడు నిజంగా పిన్నవాణ్ణైన తిరుమలరావుగారు వస్తున్నారు. ఆ సంస్థ దర్చబల్లోవీరు వారు కొరపుపాలు పోస్తారని ఆశిస్తున్నాను. ఈ సభలో చాలాప్రశాంత మనస్కులు, ఆలోచించి మెలగేవారనీ ఆసెంబ్లీవారు ఉత్సాహపరులేనని ఒకనుడి ఉంది. ఇక సభలోగూడా ఉత్సాహం ఈయనరాకతో వెల్లివిరియగలదు. (హర్షం).

శ్రీమతి అమ్ముస్వామినాథన్

ఏ ఎన్నిక జరిపినా దేశమంతా కాంగ్రెసు అండనే ఉన్నదని బుజువుచెయ్యగలదనటానికి ఈవిజయమేసాక్షి (హర్షం) స్వతంత్రంలేని ఈ శాసనసభల్లో చేసేది ఏమీలేకపోయినా ఈవిజయం వెనకఉండే నైతికబలం ఎన్నటికీ మరవరానిది. తిరుమలరావుగారు ఆ పెద్దల సభకు కొంత కాంతి నిస్తారని తలస్తున్నాను.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు

మనకు స్వరాజ్యం రానంతవరకూ, ఏ ఎన్నిక జరిగినా స్వరాజ్యసమస్యమీదే జరుగుతుంది. ఈ స్వరాజ్య విజయానికి దరిచేర్చగలిగే అభ్యర్థి ఎవ్వరనే ప్రజలు చూస్తారు. అతనికే తమఓట్లు నిస్తారు. ఈ ఎన్నిక తిరుమలరావుకు, రామస్వామికిగాదు పరరాజ్యానికి, స్వరాజ్య అభ్యర్థికే (వినండి, వినండి) ఈ ఎలెక్షన్ కాండక్టు సంవారింతే వెచ్చించవసరంలేదు. అదంతా దండుగ. వారు ఎన్నిక జరిగిస్తూ ఉంటారు. ప్రతిదఫా మిగతాఅభ్యర్థులు డిపాజిట్లు గోల్పోతూ ఉంటారు. (నవ్వు) కాంగ్రెసు అభ్యర్థి నెన్గుతూనే ఉంటాడు. పోటర్ల బుద్ధిని వారెంత వక్రమార్గాలు పట్టింపజూచినా ఇది మటుకు శిలాక్షరం. ఇది నేను కొత్తగా కనుక్కున్న మంత్రంకాదు. "స్వరాజ్యం రానంతవరకూ కాంగ్రెసే నెన్గుతూ ఉంటుంది. గనుక మనం అభ్యర్థిని నిలిపితే మనకు ఓటమి నిశ్చయం. కనుక మనం ఎవరినీ నిలపవద్దు" అని జస్టిస్ పార్టీ నాయకుడు రామస్వామి నాయకర్ ధైర్యంగా తనవాళ్లకు చెప్పాడు. (నవ్వు) అది ధైర్యమైన సలహాకాదు.

స్టేటు కౌన్సిలు సభలో వ్యవహారాలను చాలా నిరుత్సాహం జనకంగా గోపాలస్వామిగారు చిత్రించారు. ఆయన చెప్పింది యాస్తే ఆయన ఆ సభలోంచి వచ్చేస్తాడా అనిపించింది. (నవ్వు) (గోపాలస్వామిఅయ్యంగారు - అది అసంభవంగాక పోవచ్చు). సభలో అయినా పి ఎస్. సత్రూ, గోపాలస్వామయ్యంగార్ల వంటి పట్టుదలగలవా రున్నారు. ఇంకా ఇతరసభ్యులున్నారు. వీరందరితో కలిసి, మన కెన్నికష్టాలు ఉన్నా మంచి పని సాధించాలి. స్వరాజ్యం వస్తేనే శాశ్వతం ఏంచేస్తాం ఈ శాసనసభల్లో అని పెదవి విరిస్తే లాభంలేదు. అది రావటానికైనా కృషి చెయ్యాలిగదా (నవ్వు) స్వరాజ్యాన్ని సాధించటమే మన అందరి పరమావధి. తిరుమలరావుగారు యెన్నికకు ముందుంటూ నన్నప్పుడు ఆయన ఈ పరిస్థితుల్లో అక్కడ చాలా ప్రయోజకుడుగా ఉండగలడని 'శేష్' అని ఆమోదించాను. ఆయన చాలా ఉపయోగకరమైన పని చెయ్యగలడనుకున్నాను. మనకున్న ప్రథమశ్రేణి వారిలో తిరుమలరావుగారొకరు (హర్షం) ఆయనకు మంచి లోకజ్ఞానం, దేశాభిమానం ఉన్నాయి. మాటలకల్లకలభరపడేవాడు కాడు. ఆసభలో ఘద్రాసు ప్రాతినిధ్యం బాగానే ఉంది ఈయనలాంటి మంచివాళ్లు అక్కడవున్నారు. ఇదివరకు మద్రాసుకు వచ్చినచేరు ప్రఖ్యాతులని తిరుమలరావుగారు నిలుపగలడనీ చాలా సాధించగలడనీ నమ్ముతున్నాను. (హర్షం) ఆ సభకు వుత్సాహదిలించాలి. శుద్ధిచెయ్యాలి (నవ్వు) ఇప్పుడు మనకు అక్కడ ఏర్పడినలోట్లు భర్తీచెయ్యగలము. ప్రభుత్వానికి చాలా కష్టకాలాన్ని తెచ్చిపెడతాడు. ప్రభుత్వం యంత్రంలో అడ్డు పుల్ల పెట్టడానికే వెళ్తున్నామన్న తరహా వాడు కాడు.

సత్రూకుటిలి సమర్థన

ఇది చాలా క్లిష్టమైన సమయం. త్వరలోనే ఏదో జరగగలదని నేను అనుకుంటున్నాను. తిరుమలరావుగారు అందుకన పాత్రను నిర్వహించాలి. సత్రూసంఘంవారేమీ చెయ్యలేదనటంలో చాలామంది ఏకాభిప్రాయులై ఉన్నారు. అది సమంజసంకాదు. వారేమన్నా ఫరవాలేదు. వీరు చాలా సాధించగలరని నా విశ్వాసం. వీరికి వెనకాల మంచిబలం ఉన్నదనికాదు. వారికి తగిన అద్భుతశక్తి లేకపోవచ్చు. కాని దేశంలో అనుభవజ్ఞులు నిష్పాక్షికులు మహామహులు అయిన పెద్ద మనుష్యులు చాలామంది అందులో ఉన్నారు ఒక్క కాంగ్రెసు మనిషి కాని లీసుమనిషికాని, ఇతరపార్టీల మనుష్యులు కాని అందులో లేరు. సత్రూసంఘంవారు రాజీకుదర్చలేకపోవచ్చు. వారు ఒక పక్షాన్ని మనకు ఇవ్వాలి. వారి నిర్ణయాలు, నిష్పాక్షికుల కందరికీ పరిష్కారంగా శిరసావహించ తగినవే మతావేశపరులకు, పార్టీకావేషాలతో ఉన్నవారికి అని రుచించక పోవచ్చు. ఇష్టంలేని వాళ్లు వెనక్కి తప్పుకోవచ్చు. నేను ఒక్కణ్ణే చేస్తున్నాను. వీరి సిఫార్సులను ప్రపంచమంతా హర్షిస్తారనీ, ఈ నాడు లోకాభిప్రాయం చాలా ప్రాముఖ్యం కలిగి ఉన్నదనీ చెబుతున్నాను. మన అందరికీ సత్రూ సంఘంవారి పరిష్కారం శక్తివంతమైన ఊత నిస్తుంది. వ్యక్తులు కొందరు దీన్ని బలపరచటానికి వెనుదీసినా దేశాన్ని వెనక్కిపట్టి ఉంచలేరు. అందువల్ల ఈ మహాత్కార్యసాధనలో తిరుమలరావుగారి భారం అపారం. ఆయన కార్యం జయప్రదం కావాలని ఆశిస్తున్నాను. (దీర్ఘ హర్షం).

శ్రీ పప్పూరి రామాచార్యులు

మా ప్రాంతాలు వెనకబడిన ప్రాంతాలని పేరుబడ్డా కాంగ్రెసు విజయాని కెప్పుడూ ముందే నిలుస్తాయి. (హర్షం) స్టేటుకౌన్సిలుకు వెళ్లినవా రెప్పుడూ భూమిని వదలిఉంటారనీ పైకి చెరరనీ, అనుకుంటూ ఉంటాను. స్టేటుకౌన్సిలు అని శిక్షిక కనిపించేసరికే చదవాలని బుద్ధిపుట్టదు. అదొక పిత్రీలోకంలాంటిది. (నవ్వు) ఆ సభాస్వాత్రంతాలు తిరుమలరావుగారి ప్రవేశంతో రసవత్తర మౌతాయని ఆశిస్తున్నాను. ఆర్యవైశ్య మహాసభవారు తమకుల అభ్యర్థికే ఓట్లు ఇవ్వాలని తీర్మానించినా మా ప్రాంతవైశ్యులు చాలమంది కాంగ్రెసు అభ్యర్థికే ఓట్లు ఇవ్వటం సంతోషం. తిరుమలరావుగారి ప్రవేశంతో ఆ సభకు ఒక హోదా కల్గుతుందనీ, ఆ సభా రహస్యాన్ని ఆయన వెల్లడి చెయ్యాలనీ ఆశిస్తున్నాను.

శ్రీ తిరుమలరావుగారు

నా ఎన్నికలో తోడ్పడి, కాంగ్రెసు విజయకారకు లైనవా రందరికీ కృతజ్ఞతాభివందనాల తెలుపుతున్నాను. నేనూ శాసనసభలో ఉంటూఉండేప్పుడు స్టేటుకౌన్సిలుచర్చల చూచాను. నిర్మమతితో సంగతులు గ్రహించినాను. అక్కడి వ్యక్తులు కన్న దెయ్యాలు తిరుగుతూ ఉంటాయనే ప్రతీతి ఉండి. (నవ్వు) జీవితకాల ఆ సాంతిమైనవాళ్లు చాలామంది నామినే పనులు సంపాదించి, తమ జీవిత శేషాన్ని సుఖంగా ఆరునెలల కోసారి ఢిల్లీ చేరుతూ పొద్దుపుచ్చుదామని చేరుతూ ఉంటారు. ఆదొక స్టబ్బులా ఉంది. వారి అభిప్రాయాలు మారవు. మార్చటానికి మనకరం కాదు. పురోగములైన శాసనసభవారికి దీన్ని ఒక ప్రతిబంధకంగా నిర్మించారు. ఆ ఓటర్ల పట్టియే వేరు. ఆ సభ్యులు, ఆ ప్రెసిడెంట్లను అందుకు అనుసరంగానే ప్రభుత్వంవారు వరసగా నియమిస్తూ వస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెసుగాని దేశంగాని తమకు గల అభిప్రాయాలను నిర్భయంగా వెల్లడించేందుకు అవకాశం లేదు. యిది చెడ్డది అంటే ఇది చెడ్డది అని చెప్పటానికిలేదు. భారతరక్షణ నిబంధనలు ప్రేతహస్తాలలాగా యెక్కడికిపోతే అక్కడికి చాచుకుపడుతూ ఉంటాయి. ఈ నాడు ఒక్క శాసనసభలో తెప్పితే ఇంకెక్కడా నోరు విప్పి మనం అనుకొనేది చెప్పే అవకాశంలేదు. స్టేటుకౌన్సిలులో మహామహా పరిపాలనాభవనం కలవారు, విశ్రాంతి పుచ్చుకొన్న రాజకీయవేత్తలు, విరమించిన కార్యనిర్వహణ సభ్యులు, ఉన్నారు. ఇప్పటి ప్రభుత్వమే ఉండటం వారి అభిమతం. ప్రభుత్వం "తందాన" అంటే "తానతందాన" అని అందుకుంటారు. నిర్భయంగా మాట్లాడదలచుకున్నవారిపై నైనా ప్రభుత్వంవారెన్ని ఆంక్షలు హింసలూ పెడతారో నేను ఎరుగుదును. అల్లాంటి ఆసభా భవనంలో నేనెల్లా నెన్గుతానో నాకే తెలియదు. కాని ఆ సంగీతాన్ని, ఆ సారస్యాన్ని యెదుర్కొంటాను.

